SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 35 | బుధవారం, 24 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 35 | WEDNESDAY, JUNE 24, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## కేతన్ అగర్వాల్ మర్డర్ కేసులో షాకింగ్ విషయాలు

2

- ప్రియుడితో కలసి కాబోయే భార్య సియా మర్డర్ ప్లాన్
- లోయలోకి తోసి హత్య చేసినట్లు పోలీసుల నిర్ధారణ
- సియాను, ప్రియుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

# మెట్రో ఫేజ్-2కి గ్రీన్‌సిగ్నల్

- కేంద్రమంత్రులతో సీఎం రేవంత్ చర్చలు ఫలప్రదం
- కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ
- మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి



**న్యూఢిల్లీ, జూన్ 23:** హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్‌1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్‌2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సవికరణ, కేంద్ర‘రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి మిగతా 2లో..

## సీఎం కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం


### ‘ఎక్స్’ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**న్యూఢిల్లీ, జూన్ 23:** ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్‌2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ‘కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా’ అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## రేపు ఉచిత బీమా పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్

**హైదరాబాద్, జూన్ 23 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.





# ఘనంగా ‘పద్మ’ పురస్కారాలు

- ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు, నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్..
- మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌కు పద్మశ్రీలు పురస్కారాలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందజేత
- కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ తదితరుల హాజరు



**న్యూఢిల్లీ, జూన్ 23:** రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల విదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. ప్రఖ్యాత మలయాళ పాత్రికేయుడు పి.నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమర్తి జస్టిస్ కేటీ థామస్ పద్మవిభూషణ్ అందుకోగా.. సినీ రంగ ప్రముఖులు మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌తో పాటు ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నోరి మిగతా 2లో..

# ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి

- దిగుమతి సుంకాన్ని 44శాతానికి పెంచాలి
- తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి
- పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోలుపై 25శాతం పరిమితి ఎత్తివేయాలి
- మొక్కజొన్న, జొన్నలను కేంద్రం ఎంఎస్‌పిపై కొనుగోలు చేయాలి
- తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్

2లో..





# కుంభకోణాల గనిగా సింగరేణి

- ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం
- మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు

2లో..



## ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి అరెస్ట్

- తెల్లవారుజాము నుంచే పలుచోట్ల ఏకకాలంలో తనిఖీలు
- నాంపల్లి కోర్టులో హాజరుపర్చిన అధికారులు
- సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు గుర్తింపు

2లో..







www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
24 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 35
Follow:

# కేతన్ అగర్వాల్ మర్డర్ కేసులో షాకింగ్ విషయాలు

ముంబై, జూన్ 23: మహారాష్ట్రకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త విశాల్ అగర్వాల్ కుమారుడు కేతన్ అగర్వాల్ మర్డర్ కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కాబోయే భార్య సియా, ఆమె ప్రియుడు చేతన్ చౌదరీలు కలిసే కేతన్‌ను లోయలోకి తోసేసినట్లు పోలీసులు తేల్చారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నాతాధికారులు సైతం విచారం వ్యక్తం చేస్తున్నారు. కేతన్ అగర్వాల్‌కు సియా గోయల్ అనే అమ్మాయితో కొన్ని రోజుల క్రితం పెళ్లి నిశ్చయం అయింది. నవంబర్‌లో పెళ్లి జరగాల్సి ఉంది. గురువారం సియా పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా సియ, కేతన్ లోనావాలాకు ట్రెక్కింగ్‌కు వెళ్లారు. లోహగడ్ కోటకు వెళుతుండగా కేతన్ లోయలో పడిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫొటోలు దిగుతుండగా ప్రమాదవశాత్తు కేతన్ లోయలో పడిపోయాడని సియా పోలీసులకు చెప్పింది. 3 గంటల రెస్క్యూ ఆపరేషన్ తర్వాత లోయలో కేతన్ శవాన్ని కనుగొన్నారు. పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. లోనావాలా రూరల్ పోలీసులు సియాను విచారించగా.. ఆమె పొంతన లేని సమాధానాలు చెప్పటం మొదలెట్టింది. దీంతో పోలీసులకు ఆమెపై అనుమానం వచ్చింది. మొబైల్ డేటా, కాల్ రికార్డ్స్ సేకరించటంతో పాటు సంఘటనా స్థలంలో ఉన్న జనాలను విచారించారు. దీంతో ఆమెపై అనుమానం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలోనే సియాను, ఆమెను ప్రియుడిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు విషయం బయటపడింది. సియా, ఆమె ప్రియుడు చేతన్ చౌదరీలు పక్కా ప్లాన్‌తో కేతన్‌ను మర్డర్ చేసినట్లు తేలింది. ఇద్దరూ కలిసి కేతన్‌ను లోయలో తోసేశారని వెల్లడైంది. ఈ మర్డర్ ఇద్దరే చేశారా? లేక వారికి ఎవరైనా సహకరించారా? అన్న కోణంలో కూడా పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు చెబుతున్న దాని ప్రకారం.. కేతన్‌ను పెళ్లి చేసుకోవటం సియాకు ఏమాత్రం ఇష్టం లేదు. ఆమె చేతన్ చౌదరీని ప్రేమిస్తోంది. ఇద్దరూ ఒకే ఆఫీస్‌లో కలిసి పని చేస్తున్నారు. ప్రియుడి సాయంతో కేతన్ అడ్డు తొలగించుకోవాలని ఆమె భావించింది. ఈ నేపథ్యంలోనే ఇద్దరూ పక్కా ప్లాన్ వేసుకున్నారు. సియా తన పుట్టిన రోజున కేతన్‌ను లోహగడ్‌కు ట్రెక్కింగ్‌కు తీసుకెళ్లింది. సరైన సమయం దొరకగానే తన ప్రియుడు చేతన్ సాయంతో కేతన్‌ను లోయలోకి తోసేసింది. కేతన్ ప్రమాదవశాత్తు లోయలో పడిపోయాడని పోలీసులను నమ్మించే ప్రయత్నం చేసింది. దర్యాప్తులో ఆమె చేసిన నేరం బయటపడింది. కొడుకు పెళ్లి కోసం విశాల్ అగర్వాల్ ఇప్పటికే 20 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. పెళ్లి నవంబర్ నెలలో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరగాల్సి ఉంది. విశాల్ 17 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పెళ్లి కోసం ఇప్పటికే ప్యాలెస్ బుక్ చేశాడు. అంతేకాదు.. బంధుమిత్రులను, అతిథులను తరలించడానికి విమానాలను కూడా బుక్ చేశాడు. పెళ్లికి ఇంకా ఐదు నెలలు ఉన్నా కూడా ఇప్పటినుంచే రెండు కుటుంబాల వారు పెళ్లి పనులు మొదలెట్టారు. సియా చేసిన దారుణం కారణంగా రెండు కుటుంబాల వారు షాక్‌లో ఉన్నారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై తుమ్మల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 23: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# మెట్రో ఫేజ్-2కు గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)



వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయష్ గోయల్‌ను కలిశారు. అలాగే, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని ఇరువురు మంత్రులు కలవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరనున్నారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై.. యూరియా సరఫరా పెంచాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేయనున్నారు.

# మూతపడ్డ రామగుండం థర్మల్ ప్లాంట్ సందర్శన

- అధికారులతో కలిసి యంత్రాలు పరిశీలించిన నవీన్ మిట్టల్

రామగుండం, జూన్ 23 (వార్త వేదిక సూర్య): రామగుండంలో మతపడిన 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ సందర్శించారు. రాష్ట్ర జెన్కో సీఎండీ ఎస్ హరీశ్, థర్మల్ అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజశేఖర్రెడ్డితో కలిసి ప్లాంటును సందర్శనతో యంత్రాలను మంగళవారం పరిశీలించారు. పనికి వచ్చే యంత్రాల జాబితాను తయారు చేయాలని సూచించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో ఈ ప్లాంటు స్థానంలో కొత్తగా చేపట్టనున్న 800మెగావాట్ల ప్లాంటు నిర్మాణంకు కావాల్సిన వనరులపై ఇంజినీర్లతో సమీక్ష చేశారు. పాత ప్లాంటుకు చెందిన భూమి, కొత్త ఎ'లాంటు నిర్మాణంకు ఇంకాను ఏ మేరకు ప్రభుత్వ, ప్రవేటు స్థల సేకరణ అంశాలు, కొత్త ఎ'లాంటుకు చెందిన డీపీఆర్పై చర్చించారు. అలాగే ఎ'లాంటు మెటీరియల్ను వెస్ట్ చేయకుండా ఇతర జెన్కో పవర్ ప్లాంటులకు తరలించాలని సూచించారు. అనంతరం ఎన్టీపీసీ థర్మల్ పవర్ స్టేషన్ను ప్రత్యేక కార్యదర్శి సందర్శించారు. విద్యుదుత్పత్తి నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శిని రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు కలిసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కోసం 800మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులను వేగంతం చేయాలని విన్నపించారు. ఇక్కడ బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఇన్చార్జి ఎసఇ శంకరయ్య, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ డీఈ కే శ్రీనివాసరావు, స్టోర్స్ డీఈ టీ కృష్ణమర్తి, కార్మికులతో కార్మిక సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

- స్వచ్ఛ భారత్ మిషలన్ లక్ష్యాలపై కీలక సూచనలు
- అధికారలుతో అభివృద్ధి, సంక్షేమాలపై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్, జూన్ 23 (వార్త వేదిక సూర్య): పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. గ్రావిణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హావి పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. ప్రధానమంత్రి కృషి సించాsT యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. గ్రావిణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రావిణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి

న్యూఢిల్లీ, జూన్ 23 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్టానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్'ఆయిల్ పామ్ లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఔఓఇక్ష'క్షఖ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు. తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్రంలో ఈ ఏడాది వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో డి.ఎ.పి, యరియా ఎరువుల అవసరం గణనీయంగా పెరిగిందని, కేంద్రం కేటాయించిన కోటాకు మరియు వాస్తవ సరఫరాకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే పూడ్చి, రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ఎరువులు అందించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఎరువుల సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోళ్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 25 శాతం పరిమితి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని పేర్కొన్నారు. రైతులు ఉత్పత్తి చేసిన మొత్తం పంటను కనీస మద్దతు ధర (ఓSఖ) కింద కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని ఆ పరిమితిని పూర్తిగా తొలగించాలని కోరారు. దీంతో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు మరింత ప్రోత్సాహం లభించడంతో పాటు దేశ ఆహార భద్రత, దిగుమతుల తగ్గింపుకు కూడా దోహదపడుతుందని వివరించారు. ఏడాది తెలంగాణలో రికార్డు స్థాయిలో సుమారు 15 లక్షల టన్నుల మొక్కజొన్న, 3 లక్షల టన్నుల జొన్నల ఉత్పత్తి నమోదైందని, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే దిగువకు పడిపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భారీ ఆర్థిక భారం భరించి మొక్కజొన్న, జొన్నలను కొనుగోలు చేసిందని, ఈ పంటలను కూడా కేంద్ర ప్రభుత్వ కొనుగోలు విధానంలో చేర్చి ఓSఖపై సేకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రసాయనాలు'ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాకు తెలంగాణలో ఎరువుల సరఫరా, పోషకాధారిత ఎరువుల సబ్సిడీ విధానంలో మార్పులకు సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల పలు లేఖలు రాయగా... ఈ వినతులపై స్పందించిన కేంద్ర మంత్రి తెలంగాణలో యరియా, డి.ఎ.పి. తదితర ఎరువుల లభ్యత, సరఫరాపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, రాష్ట్ర రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని శాఖ అధికారులను ఆదేశించినట్లు తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తావించిన అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందించడం రైతాంగానికి ప్రయోజనకరంగా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సమావేశాలలో మంత్రులు తుమ్మల, ఉత్తమ్ ల వెంట ఎంపిలు రఘువీర్ మరియు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

# ఘనంగా 'పద్మ'పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

దత్తాత్రేయుడు పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్నారు. తెలుగు రాష్టాల నుంచి నేడు పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సినీ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు. అలాగే, వీరితో పాటు సినీనటుడు మాధవన్, క్రికెటర్ రోహిత్ శర్మ, పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో 66 మందికి అందజేయగా.. మిగతా వారికి మంగళవారం ప్రదానం చేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి అరెస్ట్

హైదరాబాద్, జూన్ 23 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్ నగరంలో మరోసారి ఏసీబీ అధికారుల సోదాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి నివాసంలోనూ ఏసీబీ సోదాలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే సోదాలు కొనసాగాయి. ఆదాయానికి మించి అక్రమాస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారంతో మల్లారెడ్డి నివాసంతో పాటు ఆయన బంధువులు, సన్నిహితుల నివాసాల్లోనూ దాడులు చేపట్టారు. హైదరాబాద్, నిజామాబాద్‌లో మొత్తం పదిచోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మూడు సంవత్సరాల క్రితం ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా మల్లారెడ్డి విధుల్లో చేరారు. ఇటీవల ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయ్యింది. దీంతో తెల్లవారుజామునే ప్రత్యేక బృందాలు నిజామాబాద్ చేరుకుని.. అక్కడి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ఆఫీసులో విధుల్లో ఉన్న ఉద్యోగులు, సిబ్బందిని కూడా విచారించారు. ప్రగతినగర్‌లో మల్లారెడ్డి అద్దెకు ఉంటున్న ఇంట్లో సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన పత్రాలు లభించినట్లు సమాచారం. నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మిరి మల్లారెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును ఏసీబీ నమోదు చేసింది. అనంతరం ఆయన్ను అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరిచింది. అక్రమాలకు పాల్పడి ఆస్తులు సంపాదించినట్లు మల్లారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని మచ్చబొల్లారం, నిజామాబాద్‌లోని ప్రగతినగర్‌లోని మల్లారెడ్డి నివాసాలతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ తనిఖీల్లో మల్లారెడ్డికి చెందిన పలు ఆస్తులను గుర్తించారు. 4 ఇళ్లు, ఒక వాణిజ్య భవనం, 8 ఖాళీ ప్లాట్లు, 10.23 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. ఆయన వద్ద సుమారు రూ.3.31లక్షల నగదు, రూ.50లక్షల బ్యాంకు నిల్వలు, మల్లారెడ్డి భార్య, కుటుంబ సభ్యుల పేర్లపై 3 బ్యాంకు లాకర్లు ఉన్నట్లు గుర్తించారు. విచారణలో భాగంగా వీటిని త్వరలో తెరవనున్నారు. సోదాల్లో గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.3 కోట్లుగా అంచనా వేశారు. మార్కెట్ విలువ ప్రకారం అనేక రెట్లు అధికంగా ఉండే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. మల్లారెడ్డిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు పంపారు.



# కుంభకోణాల గనిగా సింగరేణి

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం అవుతోందని, 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితికి చేరుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ ఓబీ టెండర్లలో భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డారు. సైట్ విజిట్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపి, ఓబీ టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క పాత్ర అత్యంత కీలకమని, ఆయన పర్యవేక్షణలోనే ఈ అక్రమాలు సాగాయని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం సింగరేణిలో సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైపోవడంపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. అంత పెద్ద మొత్తంలో మాయమైన బొగ్గు ఎక్కడ ఉందో యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.1600 కోట్ల విలువైన బొగ్గును మాయం చేసి, దానికి పన్నులు ఎలా చెల్లించారో లెక్కలు తేలాల్సి ఉందన్నారు. అసలు తవ్వని బొగ్గుకు పన్నులు కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఏ ప్రాతిపదికన డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఒకప్పుడు లాభాల బాటలో పయనిస్తూ, కార్మికులకు అండగా నిలిచిన సింగరేణిని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల గనిగా మార్చేసిందని హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ అక్రమాల వెనుక అధికార పక్షానికి చెందిన పెద్దల హస్తం ఉందన్న ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులకు చెందిన శోధ కంపెనీ సైతం ఈ ఓబీ అక్రమాల్లో భాగస్వామిగా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థను లాభాల బాటలో నడిపించాల్సింది పోయి, సింగరేణి థర్మల్ ప్రాజెక్టును కూడా క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.






## శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా మొక్కలు నాటిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

**- శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గం శ్రీరాంనగర్ డివిజన్‌లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... అఖండ భారతావని కోసం అవిశ్రాంతంగా పోరాడి అమరుడైన జన్‌సంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించిన నాయకులు, ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, సీనియర్ నాయకులు జోగు రవి, అడిగే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, సంతు గౌడ్, తలారి చిన్న, ఎల్వీ రెడ్డి, పాతలవత్ రామారావు, ఆదిముల చంద్రశేఖర్, మాజర్ భాయ్, మహేశ్వర్ రెడ్డి, బాలు, రాంబాబు, వెంకట్ రమణ, సత్యనారాయణ, శివారెడ్డి, ఓం, భాను ప్రకాష్, దత్తాత్రేయ, కళ్యాణ్, నాగేందర్, భాస్కర్, కృష్ణ మెస్త్రీ, పి. రవి, చెన్న బసవపాండు, బొమ్మరాజు, నర్సింహ, జగన్, దినకర్, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 5 వేలతో పోలీస్ నోటిఫికేషన్ ఇస్తే, 5 వేల ఓట్ల తేడాతో రేవంత్ రెడ్డినీ ఓడిస్తాం

**- నిరుద్యోగ జేఏసీ నాయకులు**

సోమాజిగూడ, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ):



తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు, డీఎస్‌ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై తమ ఆందోళనలను మరియు డిమాండ్లను వ్యక్తం చేశారు. ప్రధానంగా పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 19,000 ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం కేవలం 5,000 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతోందని, ఇది 15 లక్షల మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లడమేనని వారు వాపోయారు 19,000 పోస్టులతో పూర్తిస్థాయి నోటిఫికేషన్ విడుదల చేయాలి, జీవో నంబర్ 46ని రద్దు చేయాలి, పోలీస్ ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచాలి (ఎస్ఐకి 38 ఏళ్లు, కానిస్టేబుల్‌కు 36 ఏళ్లు), కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగుల మద్దతు కీలకమని, కానీ నేడు తమ సమస్యలను పట్టించుకోకుండా, నిరసన తెలిపే నిరుద్యోగులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, నిరుద్యోగులతో చర్చలు జరిపి న్యాయం చేయాలని, లేని పక్షంలో తాము పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. 5000 పోస్టులతో పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలనీ చూస్తే 5000 వేల ఓట్ల తేడాతో నిన్ను కొడంగల్ లో ఓడించి తీరుతామని నిరుద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మరియు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని గట్టిగా కోరారు.

## గొట్టిముక్కల పద్మారావు అకాల మృతి పట్ల వారు తీవ్ర విచారం

**కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

కూకట్ పల్లి, జూన్ 23 (వార్త వేదిక సూర్య) :



తెలంగాణ ఉద్యమకారుడు గొట్టిముక్కల పద్మారావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కూకట్‌పల్లిలోని వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించాడు. పద్మారావు చిత్రపటానికి కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. గొట్టిముక్కల పద్మారావు అకాల మృతి పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పద్మారావు కుటుంబ సభ్యులను ఓదార్చిన కేటీఆర్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ మహనీయుడు

**- గోల్కొండ ఇన్‌చార్జ్ శ్రీధర్**

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :
డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా మంగళవారం భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప విద్యావేత్త, దేశభక్తుడు, జాతీయవాది అని కొనియాడారు. కేవలం 33 ఏళ్ల వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టి తన ప్రతిభను చాటుకున్నారని పేర్కొన్నారు. “ఏక్ దేశ్ మే దో ప్రధాన్, దో విధాన్, దో నిషాన్ నహీ చలేగా” అనే నినాదంతో దేశ సమైక్యత కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు1947లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించిన ముఖర్జీ, పాకిస్తాన్‌లో హిందువులపై జరుగుతున్న వేధింపులు మరియు కొన్ని విధానాలపై విభేదాల కారణంగా తన పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. అనంతరం 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి



జాతీయవాద రాజకీయాలకు బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. ఆర్టికల్ 370కు వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహిస్తున్న సమయంలో కాశ్మీర్‌లో ఆయనను అరెస్టు చేశారని, అనంతరం 1953 జూన్ 23న జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారని తెలిపారు. దేశ సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, కోరని సదానంద్, సోల్కర్ రెడ్డి, పి. వాసు, రాఘవేంద్ర చారి, రాజశేఖర్ రెడ్డి, రజనీకాంత్ గుప్తా, సురేందర్, సరిత రెడ్డి, రాజ్‌కుమార్ యాదవ్, కవిత, రాకేష్ గౌడ్, పద్మావతి, రమణ, యాదయ్య, జంగయ్య, ప్రకాష్ నాయక్, వేణు, నారతం రెడ్డి, పుస్తకాల మురళి, గోపాల్ ముదిరాజ్, విజయ్ యాదవ్, రమకాంత్, సాయి, షేక్ బాషా, సుధాకర్ రెడ్డి, పెంటయ్య తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై మాట్లాడాలి

**జనసేన పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు**

నల్లగొండ
మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, కల్వకుంట్ల కవిత ఏపీ డిప్యూటీ సీఎం,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు మానుకొని రేవంత్ రెడ్డి పైన ఫోకస్ పెట్టి తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన మాట్లాడాలని జనసేన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు హితవు పలికారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ల గల జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నేడేరుచర్ల లో తొలిసారిగా జనసేన పార్టీ నుంచి తన భార్య అయిన విజయలక్ష్మి విజయం సాధించిందని తెలిపారు. గత మూడు రోజుల క్రితం రాష్ట్ర కార్యాలయాన్ని మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రతిరోజు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేన పార్టీని బలోపేతం



చేసేందుకు 119 నియోజకవర్గాల్లో నూతన కమిటీలను ఇన్చార్జిలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో జనసేన పార్టీలో చేరేందుకు మేధావులు విద్యావంతులు న్యాయవాదులు యువకులు సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో జనసేన పార్టీ బలపడుతుందని పవన్ కళ్యాణ్ పైన ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో నల్లగొండ నియోజకవర్గం పి ఓ సి కాంపల్లి వెంకట్, సూర్యాపేట నియోజకవర్గం పి ఓ సి శివసాయి,నకిరేకల్ ఇంచార్జ్ రామలింగం, ఉమ్మడి జిల్లా యువజన నాయకులు పున్నం రాంబాబు, నకిరేకంటి కార్తీక్, కారింగు కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మిగూడ ఆర్‌జీకే ఫేజ్-2 కాలనీలో ఘోరమైన కాలుష్య కాటు



**- 26 బ్లాకులు, 1000 మంది జనాభా ప్రాణాలు ముప్పులో!**
**- తీవ్రమైన వాయు, జల కాలుష్యంతో నరకప్రాయంగా మారిన మద్దికుంట, జల్లపల్లి పరిసర ప్రాంతాలు**
**- ఇళ్లలోని వెండి, బంగారు ఆభరణాలు సైతం నల్లబడుతున్న వైనం.. గాలిలో విష రసాయనాలు!**
**- తాగడానికి మున్సిపల్ నీరు లేదు.. బోరు బావులూ కలుషితం.. అస్తమా, అలర్జీలతో జనం అల్లాడిపోతున్నా పట్టించుకోని అధికారులు**

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య )
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి - లక్ష్మిగూడ డివిజన్ ఆర్‌జీకే ఫేజ్-2 కాలనీల నివాసితులు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిని ఎదుర్కొంటున్నారు. స్థానిక పరిశ్రమలు లేదా రసాయన వ్యర్థాల కారణంగా పరిసర ప్రాంతాల్లో నిత్యం వెలువడుతున్న దారుణమైన దుర్వాసన, వాయు కాలుష్యం కారణంగా స్థానికులు ఊపిరి పీల్చుకోవడానికే భయపడుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ ), మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌జీకే ఫేజ్-2 కాలనీలో మొత్తం 26 బ్లాకులు ఉన్నాయి. ఒక్కో బ్లాక్‌లో 32 కుటుంబాల చొప్పున వందలాది కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. దాదాపు 1,000 మందికి పైగా ఉన్న ఈ భారీ జనాభా అంతా ప్రస్తుతం కాలుష్య ప్రభావంతో రోగాల బారిన పడుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున జనాభా నివసిస్తున్న నివాస ప్రాంతంలో కనీస పౌర సదుపాయాలు కల్పించడంలో, ప్రజల ఆరోగ్యాలను రక్షించడంలో యంత్రాంగం పూర్తిగా విఫలమైందని కాలనీ ప్రతినిధులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతాల్లో వాయు కాలుష్యం ఏ రికార్డు స్థాయికి చేరిందో చెప్పడానికి స్థానిక ఇళ్లలోని వస్తువుల పరిస్థితే ప్రత్యక్ష నిదర్శనం. ఇళ్లలో దాచుకున్న, మహిళలు ఒంటిపై ధరించిన వెండి, బంగారు ఆభరణాలు సైతం ఇక్కడి గాలిలోని ప్రమాదకర రసాయనాల ప్రభావానికి గురై నల్లగా మారిపోతున్నాయి. విలువైన లోహాల రంగును మార్చేసే స్థాయిలో ఇక్కడి గాలిలో విషపూరిత వాయువులు కేంద్రీకృతమై ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.దీని కారణంగా



కాలనీలో ప్రతి ఇంట్లోనూ చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు మెజారిటీ ప్రజలు అస్తమా, శ్వాసకోస వ్యాధులు, తీవ్రమైన చర్మ అలర్జీలు, కంటి మంటల బారిన పడి నిత్యం ఆసుపత్రుల పాలవుతున్నారు. స్థానికుల సంపాదనంతా వైద్య ఖర్చులకే హారతి కర్పూరంలా కరిగిపోతోందని మహిళలు కన్నీరుమున్నీరవు తున్నారు. మరోవైపు ఈ కాలనీల్లో కనీస తాగునీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. సరే, భూగర్భ జలాలపైనైనా ఆధారపడదామా అంటే.. ఇక్కడి బోరు బావుల నీరు కూడా పూర్తిగా కెమికల్స్ వల్ల కలుషిత మైపోయింది. రంగు మారి, దుర్వాసన వస్తున్న ఈ బోరు నీరు తాగడానికి కాదు కదా.. కనీసం బట్టలు ఉతకడానికి, స్నానాలు చేయడానికి కూడా పనికిరాకుండా పోయింది. ఈ నీటిని వాడటం వల్ల శరీరాలపై పొక్కులు, చిడుము వంటి చర్మ వ్యాధులు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇంతటి దారుణమైన పరిస్థితులు నెలకొన్నా, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ ) అధికారులు గానీ, స్థానిక పురపాలక అధికారులు గానీ ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి, తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి చర్యలు తీసుకోకపోతే, 26 బ్లాకులకు చెందిన వెయ్యి మంది బాధితులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ ) ఆఫీసును ముట్టడిస్తామని, పెద్ద ఎత్తున రాస్తారోకోలకు దిగుతామని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.



## ఏక్ దేశ్ మే దో నిశాన్ నహీ చలేగా'.. కాటేదాన్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ 'బలిదాన్ దివస్'

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :
సమైక్య భారతదేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భరతమాత ముద్దుబిడ్డ, జన్ సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 'బలిదాన్ దివస్' (వర్ధంతి) కార్యక్రమాన్ని మంగళవారం కాటేదాన్‌లో ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు మాట్లాడుతూ, స్వతంత్ర భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అవలంబిస్తున్న విధానాలు నచ్చక శ్యామా ప్రసాద్ ముఖర్జీ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ గురూజీ మార్గదర్శనంలో, దేశ సమగ్రత కోసం 1951 అక్టోబర్ 21న 'భారతీయ జన్ సంఘ్' పార్టీని స్థాపించిన మహనీయుడని కొనియాడారు.ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా" (ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు నడవవు) అంటూ ఆయన దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని రగిల్చారని నేతలు పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక జెండా, ప్రత్యేక ప్రధాని కావాలంటూ నాటి ఫరూక్ అబ్దుల్లా తీసుకున్న నిర్ణయాన్ని ముఖర్జీ తీవ్రంగా తప్పుబట్టారని నేతలు గుర్తుచేశారు. ఆర్టికల్ 370 కి వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్ గడ్డపై నిరాహారదీక్ష చేపట్టారని, అనుమతి లేకుండా కాశ్మీర్‌లో ప్రవేశించారనే నెపంతో 1953 మే 11న ఆయనను నాటి ప్రభుత్వం అరెస్ట్ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జైలులోనే 1953 జూన్ 23న ఆయన అనుమానాస్పద స్థితిలో మరణించారని, దేశ ఐక్యత కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం అజరామరమని కొనియాడారు
ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు అడికే రాజు, రంగారెడ్డి జిల్లా ఐటీ ఇంచార్జ్ చేడం వెంకటరమణ గుప్తా, అడికే మహేందర్, గూడూరి ఆంజనేయులు, బల్ల శ్రీనివాస్ యాదవ్, గొడుగు కొండల్, సురేష్ యాదవ్, సాయికిరణ్ గుప్తా, హరీష్ గుప్తా, అఖిల్ గుప్తా, కొండ శ్రవణ్ గుప్తా రవి తో పాటు పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయవాద స్ఫూర్తికి ప్రతీక శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్**

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ పరిధిలోని కాళీ మందిర్ చౌరస్తాలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్ పాల్గొని ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ, దేశ సమగ్రత, జాతీయవాద భావజాల పరిరక్షణ కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. దేశం కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత దేశభక్తి, సేవా దృక్పథంతో ముందుకు సాగి మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ త్యాగం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని అన్నారు. భారతదేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశభక్తి, సేవాభావంతో సమాజానికి సేవ చేయడం ద్వారా ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్, మల్లారెడ్డి, పవన్ సాయి, శివలీల, భాగ్య, వెంకటేష్, సాయి యాదవ్, నాగరాజు రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, భగవంత్ రెడ్డి, ఈగ లక్ష్మణ్, సాయి రెడ్డి, హరీష్, సంజు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 24, 2026
సంపుటి : 2 సంచిక : 35
Follow:



## దేశ సమైక్యత కోసం ముఖర్జీ త్యాగాలు చిరస్మరణీయం : బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్ జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :
జనసంగ్ పార్టీ వ్యవస్థాపకులు, భారత జాతీయతకు ప్రతీకగా నిలిచిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఉప్పర్‌పల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యత, జాతీయత, ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత కోసం ఆయన చేసిన పోరాటం, చూపిన మార్గం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.
ఒక దేశంలో రెండు విధానాలు, రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండవు అనే ఆయన సంకల్పం భారత సమగ్రతకు నిదర్శనమని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన చేసిన త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులేగా విట్టల్, గోనె మోహన్ రెడ్డి, గోనె శ్రీకాంత్ రెడ్డి, నర్సింగ్ రావు, ఉపిలితి పవన్, సులేగా విజయ్, పలుగుచెరువు నరేందర్, భూపాల్ ముదిరాజ్, లింగాల రాకేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అభయాంజనేయ శివ పంచాయతన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంకేం రాఘవేందర్ యాదవ్

రాజేంద్రనగర్, జూన్ 23 (వార్త వేదిక సూర్య) :



మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో ఉన్న శ్రీ అభయాంజనేయ శివ పంచాయతన ఆలయాన్ని మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అకేం రాఘవేందర్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజంలో సామరస్యం, ఐక్యత పెంపొందాలని, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మికత మనిషికి మానసిక ప్రశాంతతను అందిస్తుందని, దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజా సేవే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమార్ మైసి రెడ్డి, క్రాంతి యాదవ్, వెంకటేష్, శివ, పవన్ గుప్తా, శ్రీకాంత్, ప్రకాష్ ముదిరాజ్, గోవింద్ రెడ్డి, నరేష్ యాదవ్, గోవింద్ భాయ్, ఐలేష్, మహేష్ ముదిరాజ్, శంకర్ పద్మశాలి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుంచి జరిగే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూన్ 23(వార్త వేదిక సూర్య)
మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ఈ నెల 25 నుంచి జిహెచ్ఎంసి తోని ప్రతి రోజు జరిగే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ చేసుకొని తమ ఓటును కాపాడుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నా వెంటనే సరిచేసుకోవాలని పేర్కొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణలో ప్రతినిధుల పాత్ర కీలకం




### : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### - ఓటర్ల జాబితా సవరణలో కాంగ్రెస్ కసరత్తు
### - మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా బూత్ స్థాయి ప్రతినిధుల శిక్షణ శిబిరం

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి అవగాహన, శిక్షణ శిబిరం మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై బూత్ స్థాయి ప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడంతో పాటు, జాబితాలోని లోపాలను గుర్తించి సరిదిద్దడంలో ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం గుత్తా అమిత్ రెడ్డి చిత్ర ప్రదర్శన ద్వారా ప్రత్యేక సమగ్ర సవరణ విధానం, ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలపై సవివరంగా శిక్షణ అందించారు. ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు బూత్ స్థాయి ప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా శిబిరంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

# జూన్ 25 నుంచి ఇంటింటికీ ఓటరు ధ్రువీకరణ ఫారాలు..




### ప్రజలు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి
### - రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం
### - ఓటర్ల జాబితా సవరణకు ఏర్పాట్లు పూర్తి

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :
ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులులేకుండా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు.. ఈ సమావేశంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితా నవీకరణలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లకు (బీఎల్ఓ) అవసరమైన ఓటరు జాబితాలను అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జూన్ 25వ తేదీ నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరుకు ప్రత్యేక దరఖాస్తు ఫారాలను అందజేస్తారని వెల్లడించారు. అందిన ఫారాలను ఓటర్లు పూర్తిగా, సరైన వివరాలతో నింపి తిరిగి బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలు సక్రమంగా నమోదవ్వాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రజాస్వా మ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడైన పౌరుడు తన వివరాలను ధ్రువీకరించుకొని ఓటరు జాబితాలో పేరు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర కాలనీలో నీటి నిల్వ సమస్యపై హైడ్రా కమిషనర్ పరిశీలన

### - త్వరితగతిన పరిష్కారం చేస్తామని రంగనాథ్ హామీ

రాజేంద్రనగర్, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ) :
భారీ వర్షాల సమయంలో శ్రీ వేంకటేశ్వర కాలనీ ప్రవేశ ద్వారం వద్ద నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు, రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యపై హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ స్పందించారు. ఇటీవల ఈ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మంగళవారం సాయంత్రం కాలనీని సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం, నీటి నిల్వ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కమిషనర్ హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా, ఎలైట్ స్కూల్ సమీపంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 60 అడుగుల రహదారిని తెరవడానికి కూడా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ప్రాంతంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా గణనీయంగా తగ్గనున్నాయని అధికారులు



అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ రంగనాథ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీలు త్వరలోనే అమలై ప్రాంత ప్రజలకు ప్రయోజనం చేకూరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి, సిటిజన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్, నర్సింగ్ డివిజన్ ఏఈ సంతోష్, కాలనీ సభ్యులు సుజాత, లక్ష్మి, జ్ఞానేశ్వరి, స్వాతి, అఖిల్, అష్రఫ్, నరసింహారెడ్డి, సమర్ రెడ్డి, సాగర్, మాజీ కౌన్సిలర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.






## నీటి కాలువ పైప్ లైన్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, జూన్ 23(వార్త వేదిక సూర్య)
మోండా మార్కెట్‌లో జరుగుతున్న వరద నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రెయిన్) పైపుల ఏర్పాటు పనులను ఈ రోజు మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, జిహెచ్ఎంసి మరియు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బిఫీల్డ్ ఇన్‌స్పెక్టర్ల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులపై స్థానిక పండ్లు, కూరగాయల విక్రేతలు, దుకాణదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వ్యాపారుల ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించి, పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశ్యమని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, రాహుల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆర్థిక బలం

### ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, జూన్ 23 (వార్తవేదికసూర్య) :



మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, సాధికారతను లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఇందిర మహిళా శక్తి" కార్యక్రమంలో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి, ఆర్థిక పురోగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించాలని సూచించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన మహిళకు చేరేలా అందరూ కృషి చేయాలని కోరారు. చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సంతోష్, సౌందర్య, సురేఖతో పాటు పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారి సంక్షేమానికి తోడ్పడే ఇందిర మహిళా శక్తి కార్యక్రమం మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.

## కెపిహెచ్బి మెట్రో స్టేషన్ వద్ద నూతన పోలీస్ అవుట్ పోస్టు ప్రారంభం

### ప్రజలకు మెరుగైన సహాయాన్ని అందించడమే ఈ ఔట్ పోస్ట్ లక్ష్యం
### కూకట్‌పల్లి జోన్ డి సి పి రితిరాజ్

కూకట్‌పల్లి, జూన్ 23 (వార్త వేదిక సూర్య) :




కెపిహెచ్బి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లకు అనుబంధంగా, ప్రజల సౌకర్యార్థం మే లక్ష్యంగా అవుట్ పోస్ట్ ను ప్రారంభించామని కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ రితిరాజ్ అన్నారు. ఈ ఔట్ పోస్టును మంగళవారం కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రితిరాజ్ చేతుల మీదుగా మంగళవారం మెట్రో స్టేషన్ వద్ద పోలీస్ అవుట్‌పోస్ట్ ను ప్రారంభించారు. అనంతరం డిసిపి రితిరాజ్ మాట్లాడుతూ కెపిహెచ్బి మెట్రో స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పోలీసుల ఉనికిని పెంచడం, ప్రజల భద్రతను బలోపేతం చేయడం, అత్యవసర స్పందన సమయాన్ని మెరుగుపరచడం, ప్రయాణికులకు, సాధారణ ప్రజలకు మెరుగైన సహాయాన్ని అందించడం అనే లక్ష్యాలతో ఈ పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సుదర్శన్, ఏసీపీ లు నరేష్ రెడ్డి, రవి కిరణ్ రెడ్డి, అలాగే కూకట్‌పల్లి, కెపిహెచ్బి, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓలు, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రేమ ఉంటే రాజకీయాలు కాదు, వారి సమస్యలపై పోరాడాలి

### తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

కూకట్‌పల్లి, జూన్ 23 (వార్త వేదిక సూర్య) :
తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు అందలేదనే కారణంతో ఏబీవీపీ మంగళవారం బంద్‌కు పిలుపునివ్వడం విచారకరమని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీక్ ఘటనపై ఎందుకు నోరు మెదపలేదని అన్నారు. విద్యార్థులు ఆందోళనకు గురైనప్పుడు ఎన్ టి ఏ వైఫల్యాల వల్ల వారి కలలు చిద్రమైనప్పుడు ఏబీవీపీ నాయకులు ఎక్కడ ఉ




న్నారని ఆయన ప్రశ్నించారు. ఎందుకు ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేయలేదు? ఎందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించలేదని అన్నారు. తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున మేము స్పష్టంగా చెబుతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తోందని, విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఏబీవీపీ నాయకులు నిజంగా విద్యార్థుల పక్షాన ఉంటే, ప్రతి సంవత్సరం జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, అనవసర రాజకీయ డ్రామాలకు బదులుగా విద్యార్థుల హక్కుల కోసం కలిసి పోరాడాలని, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఎన్ ఎస్ యు ఐ ఎప్పటికీ ముందుంటుందని అన్నారు.




# భరోసా కేంద్రాల సేవలను మరింత బలోపేతం చేసేందుకు అన్ని శాఖల సమన్వయం అవసరం

## బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేయాలి : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్



నల్గొండ టౌన్ జూన్ 23 వార్తవేదిక సూర్య

మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపులు, లైంగిక దాడుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రత విభాగం ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని భరోసా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి విశ్వనాథ్ కులకర్ణి, ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి సాయి మేఘనా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, లైంగిక దాడులు, వేధింపుల వంటి ఘటనలకు గురైన మహిళలు, చిన్నారులకు ఒకే చోట వైద్య, న్యాయ, మానసిక, పునరావాస సేవలు అందించడమే భరోసా కేంద్రాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాధితులకు అవసరమైన వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, స్టేట్‌మెంట్ నమోదు, పునరావాసం, పరిహారం వంటి సేవలను ఎలాంటి ఆలస్యం లేకుండా సమగ్రంగా అందించాలని అధికారులకు సూచించారు

జిల్లాలో 2021 నుంచి 2026 వరకు భరోసా కేంద్రం పరిధిలో పోక్సో, అత్యాచారం, మహిళలు మరియు చిన్నారులపై జరిగిన కేసులు మొత్తం 806 నమోదైనట్లు తెలిపారు. వీటిలో 16 కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారయ్యాయని వెల్లడించారు. అలాగే బాధితులకు మొత్తం రూ. 1.68 కోట్లకు పైగా పరిహారం అందించినట్లు పేర్కొన్నారు

పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా పోలీసులు, ప్రాసిక్యూషన్




అధికారులు, వైద్య శాఖ, ఫోరెన్సిక్ నిపుణులు, భరోసా కేంద్రం సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ న్యాయపరమైన చర్యల్లో అన్ని శాఖల సమిష్టి కృషి వల్లే నిందితులకు శిక్షలు పడుతున్నాయని అన్నారు

కేసుల విచారణలో సాంకేతిక ఆధారాలు, వైద్య నివేదికలు, బాధితుల వాంగ్మూలాలు అత్యంత కీలకమని, వాటిని నాణ్యతతో, నిర్దిష్ట గడువులో కోర్టుకు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం ఉ ఒడకూడదని, ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని సూచించారు బాల్య వివాహాల నివారణకు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులకు పోక్సో చట్టం, బాలల హక్కులు, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వంటి అంశాలపై నిరంతర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

లైంగిక వేధింపులు, దాడులకు గురైన బాధితులు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం అందించే పరిహారం పథకాలపై కూడా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బాధితులు న్యాయ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని శాఖలు మానవత్వంతో స్పందించాలని, బాధితుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం అందుతుందని, ప్రతి కేసులో నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు.

సమావేశంలో భరోసా కేంద్రం పనితీరు, బాధితులకు అందిస్తున్న సేవలు, కేసుల పురోగతి, న్యాయపరమైన చర్యలు, పరిహారం పంపిణీ, పునరావాస కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బాధితులకు ఆర్థిక సహాయం, న్యాయ సహాయం, మానసిక పరిరక్షణ, పునరావాసం కల్పించడంలో భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు వివరించారు

ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రంజిత్ కుమార్, విమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా ఇన్‌చార్జ్ ఎస్ఐ అమ్రిన్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ నళిని, వైద్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, న్యాయ విభాగ ప్రతినిధులు, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, జూన్ 23(వార్త వేదిక సూర్య)

జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన బీఎల్ఓలు, బీఎల్ఏల శిక్షణ శిబిరంలో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమని,ఓటరు జాబితాల సవరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే, ప్రజల హక్కులను పరిరక్షించే ఎన్నికల వ్యవస్థ బలోపేతానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో అర్హుల పేర్లు తప్పకుండా నమోదు కావడం, ఎవరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చూడడం ప్రతి రాజకీయ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, బీఎల్ఏలు, బూత్ స్థాయి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, అన్ని పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్

చౌటుప్పల్ జూన్ 23 వార్తా వేదిక సూర్య




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బందుకు పిలుపునిచ్చిన రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు చౌటుప్పల్ పట్టణ మరియు మండలాల ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా బందును పాటించాయి. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు బాతరాజు కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేలైన దిశగా ప్రాణాలికలు రచిస్తుంది అలాగే కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారిన విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ యంత్రాంగం 25% పేద విద్యార్థులకు అందించాల్సిన ఉచిత విద్యను అందించకుండా అధికారులను మేనేజ్ చేస్తూ స్కూళ్లలో బుక్స్ విక్రయిస్తూ పేద తల్లిదండ్రుల వారి జీవితాల్లో మన్నుకొడుతూ ప్రవేట్ మాఫియా లాగా తయారవుతున్న ప్రైవేట్ పాఠశాలలకు మద్దతు పలుకుతున్న విద్యాశాఖ మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని లేనిపక్షంలో రానున్న రోజులలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు దూసరి శివ సాయి పల్చం రిత్విక్ అభి కొత్త సాయి నందగిరి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

### సింగరేణి జాతీయ కార్మిక సంఘాల డిమాండ్

గోదావరిఖని,జూన్23(వార్తవేదిక సూర్య):

బొగ్గు గని కార్మికుల 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణిలో నాలుగు జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్టు నాయకులు వెల్లడించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ నాయకులు జనక్ ప్రసాద్, సీఐటీయూ నాయకులు రాజారెడ్డి హెచ్ఎంఎస్ నాయకులు మాట్లాడారు. జూన్ 30 2026 తో 11వ వేతన

ఒప్పంద కాల పరిమితి ముగుస్తుందని 1 జులై 2026 నుంచి 12వ వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉండగా ఇప్పటివరకు కమిటీ వేయలేదని నాయకులు విమర్శించారు. కోల్ ఇండియాలో జులై 1న నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన క్రమంలో సింగరేణి సంస్థలు జూలై 3న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నాలుగు జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేతన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు వివరించారు. జూలై3న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ తో పాటు రామగుండం, శ్రీరాంపూర్, భూపాలపల్లి, బెల్లంపల్లి డివిజన్లో జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేయడానికి నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం నాణ్యమైన విత్తనాలతో సమృద్ధి పంటలకు బాటలు



## : పీఏసీఎస్ చైర్మన్ డా. దుదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ జూన్ 23 ( వార్త వేదిక సూర్య ):-

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమం కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకుల గ్రామ రైతు వేదికలో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండమల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్ డా. దుదిపాల వేణుధర్ రెడ్డి విత్తన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు రైతు భరోసా, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సరఫరా, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు వేదికల ద్వారా ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. రైతులు దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డా. దుదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఏఈఓలు, చుట్టుపక్క గ్రామాల రైతులు, పరిసర గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు




# జంటహత్యల కేసులో విస్తుపోయే విషయాలు

### స్నేహితుల మధ్య ఇఎంఐ చిచ్చే కారణం

### శ్రీధర్‌ను దారుణంగా హత్య చేసిన ప్రభాకర్ తదితరులు

### ప్రభాకర్ తండ్రిని మట్టుబెట్టిన శ్రీధర్ బంధువులు

### సూరారం గ్రామంలో హత్యలపై పోలీసుల దర్యాప్తు

మెదక్,జూన్23 వార్తవేదిక సూర్య:

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సురారం గ్రామంలో తీవ్ర కలకలం రేపిన జంట హత్యల కేసులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో ప్రాణ స్నేహితులైన శ్రీధర్, ప్రభు (ప్రభాకర్) మధ్య ఉన్న చిన్నపాటి ఆర్థిక వివాదం, ఆపై కుటుంబ గొడవలే ఈ దారుణ హత్యలకు దారితీశాయి. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. శ్రీధర్, ప్రభు గతంలో అత్యంత సన్నిహితంగా ఉండేవారు. ప్రభు బంధువుల నుంచి శ్రీధర్ ఒక ఆటోను ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాడు. అయితే, రెండు నెలల ఈఎంఐ బకాయిల విషయంలో వీరిద్దరి మధ్య గొడవ మొదలైంది. ఈ క్రమంలోనే గతంలో ప్రభు.. శ్రీధర్‌పై హత్యాయత్నానికి కూడా పాల్పడగా, అప్పట్లో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ గొడవ ఇలా ఉ ఒడగానే, శ్రీధర్‌కు వరుసకు చెల్లెలు అయ్యే అమ్మాయిని ప్రభు రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు, పగ మరింత తీవ్రరూపం దాల్చాయి. ఈ వివాదాలను పరిష్కరించుకోవడానికి ఇద్దరూ ఒకచోట కలుసుకుని మాట్లాడుకుందామని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఒకరికొకరు లొకేషన్లు షేర్ చేసుకున్నారు. ఈ క్రమంలో చేగుంట మండలం అనంతసాగర్ వద్దకు శ్రీధర్ బైక్‌పై రాగానే.. అప్పటికే పథకం ప్రకారం అక్కడ వేచి ఉన్న ప్రభు, అతని స్నేహితులు ఆటోతో శ్రీధర్ బైక్‌ను బలంగా ఢీకొట్టారు. అనంతరం శ్రీధర్‌ను దారుణంగా హతమార్చి అక్కడి నుంచి పరారయ్యారు. కన్నకొడుకు శ్రీధర్ హత్యకు గురయ్యాడనే విషయం తెలవడంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు ప్రతీకారంతో రగిలిపోయారు. ప్రభుపై కక్షతో అర్ధరాత్రి వేళ అతని తండ్రి యాదగిరిని టార్గెట్ చేసి దారుణంగా హత్య చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఉ ఒడేందుకు యాదగిరి మృతదేహాన్ని మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామ శివారులోని హల్దీవాగులో పడేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. శ్రీధర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, హల్దీవాగు నుంచి వెలికితీసిన యాదగిరి మృతదేహాన్ని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ జంట హత్యల నేపథ్యంలో సురారం గ్రామంలో మళ్లీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# చిత్రియాల ప్రభుత్వ బడికి కొత్త జోష్

### మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వెలుగు

### సర్పంచ్ చిరంజీవి చొరవతో

### 40 మంది కొత్త అడ్మిషన్లతో కళకళలాడుతున్న పాఠశాల..

### ప్రభుత్వ విద్య బలోపేతానికి గ్రామం మొత్తం సహకారం

### విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

దేవరకొండ జూన్ 23( వార్త వేదిక సూర్య):-

చందంపేట మండలంలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన చిత్రియాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. గ్రామ సర్పంచ్ చిరంజీవి చొరవ, ఉపాధ్యాయుల కృషి, గ్రామస్తుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు కొత్త ఉత్సాహాన్ని సంతరించుకున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఏకంగా 40 మంది కొత్త విద్యార్థులు అడ్మిషన్లు పొందడం విశేషంగా మారింది.

మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సర్పంచ్ చిరంజీవి ప్రత్యేక దృష్టి సారించారు.



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపేందుకు ముందుకు వచ్చారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చిరంజీవి మాట్లాడుతూ గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లోని విద్యార్థులకు విద్యే అభివృద్ధికి ప్రధాన మార్గమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ కోసం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం ఎంతో ఉందని, విద్యార్థుల సంఖ్య పెరగడం అందరి సమిష్టి కృషికి నిదర్శనమని



తెలిపారు.

అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కొత్తగా చేరిన విద్యార్థులకు కూడా పుస్తకాలు అందించి, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠ్యపుస్తకాల పంపిణీతో విద్యార్థుల్లో ఆనందం నెలకొంది.

ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థుల సహకారంతో భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో విద్యా వెలుగు విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిరంజీవి చాట్ల, మండల విద్యాధికారి రామలింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టాక్రూ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 24, 2026
సంపుటి : 2 సంచిక : 35
Follow:

# నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

### హిందీ మనకు అసవరం లేదు
### తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది
### కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం
### ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన
### ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా
### ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం
### కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం
### అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం

చెన్నై,జూన్23(వార్త వేదిక సూర్య):

తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు. నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరంలేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధాన మిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం. అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను దాటి తాము అధికారంలోకి వచ్చామని, నటుడి పార్టీ అని తమను ఎంతోమంది ఎగతాళి చేశారని గుర్తుచేసుకున్నారు. మాకు ఈ అధికారం అంత సులువుగా వచ్చింది కాదు. తమిళనాడు ప్రజల హృదయాలను గెలుచుకునేందుకు నేను, నా పార్టీ ఎన్నో కుట్రలు, సవాళ్లను అధిగమించాల్సి వచ్చింది. మాది యాక్టర్ పార్టీ అని, నేను సినిమా షూటింగ్ నుంచి నేరుగా సీఎం కుర్చీలో కూర్చున్నానని చాలా మంది గేలి చేశారు. అలాంటి విమర్శలు నేను పట్టించుకోను. సాధారణంగా చాలా మంది రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తారు. కానీ, నేను ప్రజల్లోకి వెళ్లిన తర్వాత పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేశా. నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించారని విజయ్ అన్నారు. తమిళనాడులో ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉన్నట్లు సీఎం పునరుద్ఘాటించారు. హిందీ భాషను రుద్దేందుకు కేంద్రం చేస్తోన్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రసంగంలో భాగంగా ఎన్నికల ప్రచార సమయంలో చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనను విజయ్ ప్రస్తావించారు. 41 మంది ప్రాణాలు కోల్పోయిన ఆ విషాద ఘటన నన్ను ఎంత వేదనకు గురిచేసిందో మాటల్లో చెప్పలేను. ఆ బాధ నన్ను ఎన్నటికీ వదలదు. ఆ ఘటన విషయంలోనూ మాపైనే నిందలేశారు. ఇది అత్యంత దారుణం. రాజకీయాలు ఇంత క్రూరంగా ఉంటాయా అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాల గురించి స్పందిస్తూ డీఎంకేపై విజయ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. డీఎంకేను ఉద్దేశిస్తూ కేవలం ఒక కుటుంబానికే ప్రాధాన్యమివ్వడం మా రాజకీయ విధానం కాదు. తమిళనాడులోని ప్రతి కుటుంబానికి మా సేవలందిస్తాం. అదే మా రాజకీయం. అదే మా పాలనా విధానమని విజయ్ పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను సన్మానించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



### రైతుల కోసం రాత్రింబవళ్లు పనిచేసి కొనుగోళ్లు వేగంగా పూర్తి చేసిన అధికారులకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే

నల్గొండ టౌన్ జూన్ 23 వార్త వేదిక సూర్య

నకిరేకల్, నకిరేకల్ పట్టణంలోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు, అధికారులకు సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, అధికారులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి , ఐజజ అధ్యక్షులు పున్న కైలాష్ నేత జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రైతుల కోసం అవిశ్రాంతంగా పనిచేశాం: ఎమ్మెల్యే**


ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం మాట్లాడుతూ, "రైతుల కోసం అధికారులు, నిర్వాహకులు ఎంతో కష్టపడ్డారు.



ఎక్కడైనా వడ్లు తడిస్తే రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రాత్రింబవళ్లు పనిచేశాం. రైతులు నేడు సంతోషంగా ఉండటం ఆనందంగా ఉందిఅని అన్నారు.

"ధాన్యం కొనుగోలు విషయంలో ప్రతిపక్షాలు అనేక అసత్య ఆరోపణలు చేశాయి. కానీ ఈ సీజన్‌లో భారీ స్థాయిలో ధాన్యం వచ్చినప్పటికీ సమిష్టిగా పనిచేసి వేగంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశాం అని అన్నారు. రైతులు అందరు దొడ్డు రకాలు పండియ్యటం కాకుండా సన్న వడ్ల సాగును ప్రోత్సహించాలని" అధికారులకు సూచించారు.

# కుమ్మరుల దేవరకొండ నియోజకవర్గ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి



### జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి

దేవరకొండ జూన్ 23 (వార్త వేదిక సూర్య ):-

జూన్ 30 మంగళవారం ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి కృప ఫంక్షన్ హాల్ లో నిర్వహించే దేవరకొండ నియోజకవర్గం కుమ్మరుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారావు బిక్షపతి అన్నారు. మంగళవారం దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని పెద్దఅడిశర్లపల్లి, నేరడు గొమ్ము, చందంపేట, కొండమల్లేపల్లి, డిండి తదితర మండలాలలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ తోటపల్లి కిరణ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ లను తాత్కాలికంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరుల హక్కుల సాధనకై,రాజకీయ ఎదుగుదలపై ఐక్యంగా పోరాడుదాం అని అన్నారు. దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కుమ్మరి కులస్తులందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కొండమల్లేపల్లి మండల కన్వీనర్ గా ఏరుకొండ రాము, దేవరకొండ మండల కన్వీనర్ గా తోటపల్లి రాములు, నేరేడుగొమ్మ మండల కన్వీనర్ గా నెల్లికంటి బలరాం, పెద్ద అడిశర్లపల్లి మండల కన్వీనర్ గా చిట్టి ముళ్ల శివశంకర్, డిండి మండల కన్వీనర్ గా బొడ్డుపల్లి నరసింహ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ తాత్కాలికమేనని త్వరలో శాశ్వత కమిటీ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధరి వెంకటేశ్వర్లు, , బత్తుల కృష్ణయ్య, నిమ్మన గోటి వెంకన్న, కామిశెట్టి శ్రీను, వరంచర్ల నరేష్, తోటపల్లి సైదులు, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి మల్లేష్, శిరసవాడ శ్రీను, గణపురం జనార్ధన్, ఘనపురం వెంకటేశ్వర్లు, కామిశెట్టి నగేష్, గణపురం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు








# ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి

### తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి. ఆర్. టి ఎఫ్)

నల్లగొండ బ్యూరో, జూన్ 23 (వార్తా వేదిక సూర్య )

ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబర్ 1.2004 కంటే ముందు నోటిఫికేషన్ విడుదలై, ఆ తర్వాత నియామకాలు పొందిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని (ఓ. పి. ఎస్) వర్తింపజేస్తూ ఏపీ క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి. ఆర్. టి. ఎఫ్) నల్లగొండ జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. లబ్ధి పొందిన ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే నోటిఫికేషన్ ద్వారా, ఒకే నియామక ప్రక్రియ కింద ఎంపికైనప్పటికీ, భౌగోళిక విభజన కారణంగా ఇరు రాష్ట్రాల్లో విధుల్లో చేరిన ఉద్యోగుల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించిందని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా న్యాయబద్ధమైన తీర్మానాన్ని ఆమోదించిందని టి.ఆర్.టి.ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్ధన్, తరాల పరమేశ్ యాదవ్ లు కొనియాడారు. ఇదే నియామక ప్రక్రియ ద్వారా ఉమ్మడి నోటిఫికేషన్ ఆధారంగా తెలంగాణ ప్రాంతంలో విధుల్లో చేరిన వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు నేటికీ పాత పెన్షన్ హక్కును కోల్పోయి నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, ఉమ్మడి నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన తెలంగాణలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కూడా తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని, తద్వారా వారి పదవీ విరమణ జీవితాలకు భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) పక్షాన తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ నేతల హస్తం

### ఆది శ్రీనివాస్ అనుచరులదే ఈ పన్నాగం
### లోతైన విచారణ జరిగితే నిజాలు బయటకు వస్తాయి
### మీడియా సమావేశంలో సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

వేములవాడ,జూన్23(వార్త వేదిక సూర్య):

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులదే ప్రధాన పాత్ర అని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి ఆరోపించారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కుంభకోణంలో ఇప్పటివరకు బయటపడింది రవ్వ అంతే అని లోతైన విచారణ జరిపితే పెద్ద ఎత్తున అవినీతి గుట్టలు బయటపడతాయన్నారు. సాక్షాత్తు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వగ్రామంలో ఆయన ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి నకిలీ ట్రక్ షీట్లతో రెండు లారీల ధాన్యం అమ్మినట్లు పోలీసులు నిర్ధారించి అరెస్టు చేశారని గుర్తు చేశారు. రుద్రంగి ధాన్యం, మక్కల కొనుగోలు వ్యవహారంలో లోతైన విచారణ జరిపితే పెద్ద ఎత్తున ధాన్యంతో పాటు మక్కలు కూడా ఇదే తరహాలో నకిలీ పత్రాలు సృష్టించి అమ్మినట్లుగా తెలుస్తోందని ఆరోపించారు. స్వామి ఆదికి ముఖ్య అనుచరుడు కావడంతోనే రుద్రంగిలో డీసీఎంఎస్ ద్వారా ప్రత్యేక ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఆ బాధ్యతలు అప్పగించారని అన్నారు. నియోజకవర్గ కేంద్రం వేములవాడలో కాకుండా రుద్రంగిలో మొక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడమే ఆయనకు సన్నిహితుడనే విషయం బహిర్గతమైందన్నారు. మల్కపేట శ్రీనివాస్, రుద్రంగి స్వామి అలియాస్ నర్సారెడ్డి కాంగ్రెస్ అనుచరులు అనడానికి ఇదిగో సాక్ష్యం అంటూ ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్న చిత్రాలు వార్తాపత్రికల్లో వచ్చిన కథనాలను చూపుతూ బహిర్గతం చేశారు. దొంగలు దొరికాక ఇప్పుడు తమ వాళ్ళు కాదని మీడియా సమావేశాలు పెట్టిన కాంగ్రెస్ నాయకులు, బీసీ బిడ్డ ఎదుగుతే చూడలేక ఆరోపణలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు కూడా చేస్తున్నారని అన్నారు. ఆది శ్రీనివాస్ బీసీ బిడ్డగా మంత్రి పదవి వస్తే పూర్తి స్థాయిలో స్వాగతి ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కూడా పాటుపడతాడని నమ్మకం ఉందని, కానీ అవినీతి జరిగినప్పుడు తప్పకుండా ప్రశ్నిస్తామని చెప్పారు. రైతులు ఆరుగాలం పండించిన పంటను కొనడానికి రాని చేతులు, కోట్లాది రూపాయల కుంభకోణాలకు ముందుకు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల్లో అవినీతి అక్రమాలు జరిగాయని ఆమె ఆరోపించారు. అవినీతి కుంభకోణం బయటికి రావడంతో ధాన్యం విక్రయించిన జిల్లాలోని రైతులు ఆందోళన చెందుతున్నారని వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని, సీఎంకు అత్యంత సన్నిహితుడుగా ఉన్నటువంటి ఆది శ్రీనివాస్ ఈ సంఘటనలను పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించి రైతులకు తెలపాల్సిన బాధ్యత కూడా ఆయనపైనే ఉందని అన్నారు. గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లుగా కాంగ్రెస్ నాయకుల పనితీరు ఉందని ఎద్దేవా చేశారు. వార్తాపత్రికలలో వచ్చిన కథనాలను సామాజిక మాధ్యమాల్లో పెడితే కార్యకర్తలను అర్ధరాత్రి కూడా అని చూడకుండా పోలీసులు వేధిస్తున్నారని ఆమె అన్నారు. చందుర్తి మండలంలోని బండపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సురేష్ ను దివ్యాంగుడు కూడా అని కూడా చూడకుండా రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులు కూడా సమన్వయం పాటించకుండా కక్ష సాధింపులకు దిగితే తప్పనిసరిగా సమాధానం చెబుతామని అన్నారు.

# నల్గొండ ఎలక్ట్రిసిటీ గెస్ట్ హౌస్‌లో జిల్లా స్థాయి విద్యుత్ శాఖ అధికారులతో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ సమీక్ష సమావేశం

నల్గొండ టౌన్ జూన్ 23 వార్త వేదిక సూర్య

టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ నేడు నల్గొండ ఎలక్ట్రిసిటీ గెస్ట్ హౌస్‌లో జిల్లా స్థాయి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో నల్గొండ సర్కిల్‌కు సంబంధించిన టీ-కోడ్ వారీ అంచనాలు, వివిధ అభివృద్ధి పనుల పురోగతి, అమలు పరిస్థితులు మరియు పెండింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు.

కాలిపోయిన మరియు పనిచేయడం నిలిచిపోయిన (స్టక్-అప్) విద్యుత్ మీటర్లను త్వరితగతిన మార్చడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే చర్యలను వేగవంతం చేయాలని సీఎండీ ఆదేశించారు.

2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పూర్తికాని పనుల పురోగతి, వాటి పూర్తి కోసం అవసరమైన మెటీరియల్, నిధులు మరియు ఇతర అవసరాలపై సమీక్షించారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కొత్త అంచనాలు, బడ్జెట్ ఇండెంట్లు మరియు ప్రతిపాదిత పనులపై చర్చించారు

విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి అవసరమైన కండక్టర్లు, కేబుళ్లు, విద్యుత్ స్తంభాలు, ఇంటర్మీడియట్ పోల్స్ ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ ప్లింత్ రైజింగ్ తదితర పనులకు అవసరమైన సామగ్రి అవసరాలను అధికారులు వివరించారు

వర్షాకాల సన్నద్ధత, విద్యుత్ అంతరాయాల నివారణ చర్యలు, ఫీడర్ల నిర్వహణ, ట్రీ ట్రిమ్మింగ్ కార్యక్రమాలు వ్యవసాయ విద్యుత్ సరఫరా ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు మరియు వినియోగదారుల సేవల మెరుగుదలపై సమగ్రంగా చర్చించారు



వ్యవసాయ రంగానికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మాన్సూన్ కాలంలో విద్యుత్ వ్యవస్థ సజావుగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ సూచించారు

ఈ సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎన్. నరసింహులు, చీఫ్ ఇంజనీర్ (రూరల్ జోన్) శ్రీ బాలస్వామి, ఎస్ఈ (ఆపరేషన్స్) నల్గొండ శ్రీ వెంకటేశ్వర్లు, నల్గొండ సర్కిల్ పరిధిలోని 33 మండలాలు, 5 మున్సిపాలిటీలకు చెందిన డీఈలు, ఏడీఈలు, ఏఈలు, ఏఏఈలుజేఏఓలు, ఎస్ఏఓలు మరియు ఇతర అధికారుల పాల్గొన్నారు

నోట్... అగ్రికల్చర్ డీడీలు నేటికీ వరకు వన్ అండ్ ఆఫ్వాఫ్ ఇయర్ కావస్తున్న వర్కర్లు ఆర్డర్రురిలీజ్ చేయకుండానల్లగొండ ఆపరేషన్ డిఇ రైతులు ఎన్నిసార్లు ఆఫీసు చుట్టూ ప్రదక్షిణలు చేసిన పట్టించుకోని డి ఈ వైనం గత 30 రోజులకు నుంచి టెండర్ షాక్ తో కాలయాపన చేస్తున్న నల్గొండ ఆపరేషన్ డిఇ నల్గొండకు



విచ్చేసిన సీఎండీకి రైతులు విన్నపం

Follow:
బుధవారం
జూన్ 24, 2026
సంపుటి : 2, సంచిక : 35
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERAL NEWS
https://epaper.vaarthavedhikasurya.com


# ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**- కమిషనర్ బి. శరత్ చంద్ర**



నల్లగొండ బ్యూరో, జూన్ 23 (వార్తా వేదిక సూర్య ) : వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్య పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, అంటువ్యాధుల నివారణ, ఇందిరమ్మ ఇండ్ల అమలు, ఆస్తి పన్ను వసూళ్లు, మౌలిక వసతుల అభివృద్ధి తదితర అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరం లో డెంగ్యూ, మలేరియా, కలరా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ, దోమల వ్యాప్తికి కారణమయ్యే నిల్వ నీటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కాలనీలు, డివిజన్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నా లేదా పారిశుద్ధ్య సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపిక, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన పేదలకు గృహాలు అందేలా చర్యలు చేపట్టాలని వార్డ్ ఆఫీసర్లకు సూచించారు. అలాగే గతంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో అవసరమైన మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో సుమారు రూ. 32 కోట్ల మేర ఉన్న ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ తెలిపారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్లు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. టి.యు.ఎఫ్.ఐ.డి

సి నిధులతో చేపడుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు, కొత్తగా మంజూరైన ఫిల్టర్ బెడ్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం కఠినంగా వ్యవహరించాలని, ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇకపై వారానికొకసారి జరిగే సాధారణ సమీక్షలతో పాటు శాఖల వారీగా ప్రత్యేక సమీక్షలు నిర్వహించి, పెండింగ్ పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కమిషనర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాకాలం లో ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, హానికర వ్యర్థాలను విడివిడిగా మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కోసం ఖర్చు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. మనోహర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణవేణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్, అసిస్టెంట్ ఇంజనీర్లు దిలీప్, ప్రవీణ్, అసీం బాబా, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, మేనేజర్ కళ్యాణి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, సెక్షన్ క్లర్కులు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# మత్తు మహమ్మారికి దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్తు

**- చాడ పాఠశాలలో పోలీసుల**

**డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు**

మోటకొండూరు,జూన్ 23(వార్త వేధిక సూర్య):- విద్యార్థి దశలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే వారి బంగారు భవిష్యత్తు పూర్తిగా నాశనమవుతుందని మోటకొండూరు ఎస్సై అశోక్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల, మార్గదర్శకాల మేరకు మంగళవారం మోటకొండూరు మండల పరిధిలోని చాడ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'డ్రగ్స్ అబ్యూజ్ - మారకద్రవ్యాల నిర్మూలన' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. నేటి యువతే రేపటి పౌరులని, వారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండటమే







కాకుండా, పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా డ్రగ్స్/గంజాయి విక్రయిస్తున్నట్లు లేదా వాడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నివారణపై విద్యార్థుల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి పాఠశాల ఆవరణలో మరియు నోటీస్ బోర్డులపై డ్రగ్స్ నివారణ పోస్టర్లను పోలీసు అధికారులు అంటించారు. ఈ చైతన్య కార్యక్రమంలో మోటకొండూరు ఎస్సై అశోక్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 28 న ఉద్యమకారుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



నల్లగొండ బ్యూరో, జూన్ 23 (వార్తా వేదిక సూర్య ) : ఈ నెల 28 న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించబోయే ఉద్యమకారుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద ఆయన పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణ త్యాగాలు, అనేక వందల కేసులు, లాటి దెబ్బలు ఎదుర్కొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తోడుపడినటువంటి ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని, 250 గజాల ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని, ప్రభుత్వ పథకాల లో తగిన ప్రాధాన్యత కల్పించాలని, ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్రం లో ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్క ఉద్యమకారుడు హైదరాబాదుకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు మాతంగి అమర్, గురుపాటి సుదర్శన్ నల్గొండ జిల్లా ఉద్యమకారుల జేఏసీ నాయకులు ఏర్పుల శ్రవణ్ కుమార్, షేక్ ఆసిఫ్ (అష్రఫ్),ముస్తఫా,నాగరాజు, వెంకన్న , మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లూజు వైర్లతో ఇబ్బందులు పట్టించుకోని అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసిన రైతు





మోత్కూరు, జూన్ 23 (వార్త వేదిక సూర్య): మండలంలోని సదర్శాపురం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతులకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది. అదే గ్రామానికి ఓ రైతు పొలంలో విద్యుత్ లైన్లలో లూజుగా వేలాడుతున్న వైర్లు ప్రమాదకరంగా మారాయని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేదని రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ లైన్ కు సంబంధించిన సపోర్టింగ్ వైర్ తెగిపోవడంతో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతున్నాయని, ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఆ రైతు స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేశారని తెలిపారు. దీంతో ఆ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోని సుమారు 15 మంది రైతులు నార్లు పోయడం, పొలాలు దున్నుకోవడం వంటి వ్యవసాయ పనులు చేపట్టలేక త్రీవ ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. సపోర్టింగ్ వైర్ల మరమ్మతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సపోర్ట్ వైర్లను బిగించి, లూజు విద్యుత్ తీగలను సరి చేయడంతో పాటు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆయా రైతులు కోరారు. ఇదే విషయమై మండల ఏఈ ప్రభాకర్ రెడ్డిని వివరణ కోరగా అక్కడ సపోర్ట్ వైర్ తెగిపోవడంతో వైర్లు లూజ్ అయ్యాయని, వాటిని సరి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అక్కడ ఉన్న రైతు పొలంలో సపోర్టుగా వేరే స్తంభం పెట్టడానికి అభ్యంతరం తెలుపుతున్నాడని అన్నారు. తప్పనిసరిగా సపోర్టు స్తంభం వేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని వివరించారు. పరిస్థితి ఇలా ఉంటేకొందరు నాయకులు సపోర్టు స్తంభాన్ని వేయనీయకుండా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.

# ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

**- ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**- సిపిఎం నేత జూలకంటి రంగారెడ్డి**





నల్లగొండ బ్యూరో, జూన్ 23 (వార్తా వేదిక సూర్య ) : ఖరీఫ్ సీజన్లో రైతులందరికీ రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ లోని దొడ్డి కొమరయ్య భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం డబ్బికార్ మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది రైతులకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎరువులను కొనుగోలు చేయాలంటే యాప్ ల ద్వారా వ్యవసాయం చేయడం సాధ్యం కాదన్నారు. అన్ని ఎరువుల దుకాణాల్లో యూరియా, డిఏపి విక్రయించే విధంగా ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. వ్యవసాయ స్వల్పకాలిక రుణాలను బ్యాంకర్లు బుక్ అడ్జస్ట్మెంట్ కాకుండా పంటల స్కేల్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలతో వ్యవసాయ రంగం పై తీవ్ర ప్రభావం పడిందన్నారు. వ్యవసాయ రంగం, విద్య, వైద్యం పై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని రైతు సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయకుండా సగానికి సగం మూసివేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే అమలు జరుగుతే పేదలను చదువుకు దూరం చేయడమే అన్నారు. వర్షాకాల సీజన్ అన్ని ప్రభుత్వ వైద్యశాలలో తగిన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైతే అన్ని రకాల వైద్య సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ భూములలో పేదలు సాగు చేస్తున్న వారిపై అటవీ అధికారులు దాడులు చేయవద్దని కోరారు.

యుద్ధం వల్ల ఆయిల్ ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు పడ్డాయని ధరల పెరుగుదలతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ముడి చమురు ధరలు తగ్గిన తర్వాత ఐదారు సార్లు ధరలు పెంచిందని విమర్శించారు. ధరలు పెరగడం తో అన్ని వర్గాల ప్రజలపై భారాలు వేసిందని, ఈ సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రజలపై మరింత దాడి పెంచిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడులు చేస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన లేబర్ కోడ్స్ ను అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని, అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాయడానికి ఈ ప్రభుత్వాలు కుటిలయత్నం చేస్తున్నాయని తెలిపారు. పని గంటల పెంపు, ఉద్యోగ భద్రత, కార్మిక హక్కులు, వేతనాలపై దాడి వంటి అంశాలతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వేగవంతం అవుతుందని, శాశ్వత ఉద్యోగాలు లేకుండా పోతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్యాన్ని ప్రజలకు దూరం చేస్తూ కార్పొరేటర్ లాభం చేయడం కోసం వీటిని ప్రైవేటీకరిస్తుందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తాను ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని వాటి అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిపిఎం సన్నద్ధమవుతున్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో పోరాటాలను సిపిఎం చెస్తుందని, సిపిఎం నిర్వహించే పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. గత కార్యకలాపాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. రాబోయే జూలై, ఆగస్టు నెలలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. పార్టీ కార్యకర్తలను చైతన్యపర్చడానికి జూలైలో పార్టీ అన్నీ స్థాయిల నాయకత్వానికి నియోజకవర్గస్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సర్ కార్యక్రమంలో అన్ని గ్రామాలలో బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ తరఫున పాల్గొనాలని కోరారు. ఈనెల 24 న జిల్లా కేంద్రానికి వస్తున్న ముఖ్యమంత్రి జిల్లా సమగ్ర అభివృద్ధి పై ప్రకటన చేసి, దానికి అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు.

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేశం, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దయానంద్‌ని కలిసిన సర్పంచ్ కేతావత్ అంబాలి రవీందర్ నాయక్



దేవరకొండ జూన్ 23 ,(వార్తా వేదిక సూర్య ) : నేరడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామానికి చెందిన పసుపులేటి రామకృష్ణకు గవర్నర్ కోట ఎమ్మెల్సీ దయానంద్ చేతుల మీదుగా హైదరాబాద్ లోని తన నివాసం లో సీఎంఆర్ఎఫ్ 60000 రూపాయల చెక్కుని గ్రామ సర్పంచ్ కేతావత్ అంబాలి రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అందజేశారు. అనంతరం సర్పంచ్ ఎమ్మెల్సీ దయానంద్ ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమునిగల్ సర్పంచ్ కేతావత్ అంబాలి రవీందర్ నాయక్, రాపర్తి వినయ్ కుమార్, చిలుకూరి రాజేష్, పసుపులేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 24, 2026
సంపుటి : 2, సంచిక : 35
Follow:




# ఘనంగా మొహరం పండుగ వేడుకలు

**- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కోట కర్ణాకర్ స్వామి...**

**యాదగిరిగుట్ట జూన్ 23 (వార్త వేదిక సూర్య) :** మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే 'అలం' లేదా పీర్ల ఊరేగింపును కొన్ని ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో మదర్ సాబ్ సవారి (లేదా సవారి) మూలాలి సవారీ,ఇమామ్ ఖాసీం,అలీబాబా, ఖాసీం దూల, రడ హుస్సేన్,అని పిలుస్తారు. కర్బాలా అమరుల త్యాగాలను స్మరిస్తూ మొహర్రం నెల మొదటి పది రోజుల పాటు ఈ కార్యక్రమాలను మతాలకు అతీతంగా ముస్లింలు, హిందువులు కలిసి నిర్వహిస్తారు. మొహరం వేడుకలు సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని అంగడి బజార్ బీసీ కాలనీ కమిటీ హాల్ ప్రాంగణంలో కోట కర్ణాకర్ స్వామి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రం, గుండు నర్సింహా గౌడ్, ఏల్ల గౌడ్, కాట్టబత్తిని దాసు, సయ్యద్ గౌస్, ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్, మాజీ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్, బిక్షపతి, కమిటీ సభ్యులు చోటు,ఇమ్రాన్, నాగరాజు,



నవీన్, శ్యామ్, గుండు మధు, ఏషాబోయిన నాగరాజు, చింటూ,పట్టణ వాసులు, హిందూ బంధువులు ముస్లిం సోదరులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# పాటిమట్లలో బస్సులను నిలిపేలా చర్యలు

**- యాదగిరిగుట్ట డిఎం సురేష్ కుమార్**



**మోత్కూరు, జూన్ 23 ( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పాటిమట్ల పాత బస్ స్టాప్ లో బుధవారం. నుండి యాదగిరిగుట్ట డిపోకు చెందిన అన్ని బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకుంటామని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు.. మంగళవారం పాటిమట్ల సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సూచనతో బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ( ఓ ఎస్ డి) దోర్నాల వేణు సహకారంతో యాదగిరిగుట్టలో డిపో మేనేజర్ సురేష్ కుమార్ ను కలిసి తమ గ్రామంలో ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని, తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా పాటిమట్ల పాత స్టేజి వద్ద ఆపాలని కోరడంతో వెంటనే స్పందించి బుధవారం నుంచి. బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు రమ విజయ్ రెడ్డి తెలిపారు.. తమ డిపోకు చెందిన ఏ బస్సులు అపకుండా వెళ్లినట్లయితే ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలని మేనేజర్ తెలిపినట్లు రమ విజయ్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఇటీవలనూతన యాదగిరిగుట్ట డిపో మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ దండబోయిన సత్తయ్య కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ , స్థానికులు మహేశ్వరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ 12 ఏళ్ల పరిపాలనలో దేశ ప్రజలు సుభిక్షం

**- భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ రెడ్డి**

**మోత్కూరు, జూన్ 23 ( వార్త వేదిక సూర్య ):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 12 ఏళ్ల పరిపాలన విజయవంతంగా కొనసాగుతుందని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 12 ఏళ్ల పరిపాలన విజయవంతమైన సందర్భంగా భాజపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జాగృతి మాసపత్రికను ప్రత్యేక సంచిక ముద్రించారు. ఈ సంచికను మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు మేధావులకు, ప్రభుత్వ ఉద్యోగులను కలిసి ఆపత్రికను మురళీధర్ రెడ్డి స్థానిక భాజపా నాయకులతో కలిసి అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టిన మోడీ ప్రభుత్వం సమాజం లోని చిట్టచివరికి పేద కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందించడమే మోడీ ప్రభుత్వ విధానమన్నారు మోడీ ప్రభుత్వంలో అనేక విప్లవాత్మకమైనసంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. అందులో



భాగంగా స్వచ్ఛభారత్ మిషన్ భగీరథ, పేద మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడిందని. ఉజ్వల యోజన ద్వారా పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించి పొగరహిత వంట గదులను సహకారం చేసిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద 80 కోట్ల ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తూ ఆయుష్మాన్ భారత్ పథకం కింద 5 లక్షల ఉచిత వైద్యంతోపాటు జన ఔషధ కేంద్రాల ద్వారా నాణ్యమైన మందులు అతి తక్కువ ధరలు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు.. రైతుల సంక్షేమ కోసం పీఎం కిసాన్ ద్వారా కోట్లాది రైతుల ఖాతాలకు ఒక్కొక్కరికి 6000 రూపాయలు లబ్ధి చేకూరుస్తూ ప్రజలల్లో డిజిటల్ పేమెంట్స్ వంటి సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత మోడీ ప్రభుత్వమేనని అన్నారు దేశ భద్రత దుష్ట జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 ను రద్దు చేసి దేశ సమగ్రతను బలోపేతం చేసిందన్నారు.మౌళిక వసతుల అభివృద్ధిలో భాగంగా రహదారులు ఎక్స్ ప్రెస్ వందే భారత రైలు విమానాశ్రయాలు విస్తరణ చేపట్టి భారతదేశాన్ని ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన నిలిచిదన్నారు. సోలార్ విద్యుత్ గ్రీన్ ఎనర్జీ రంగాలల్లో కూడా భారత ముందంజలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షురాలుచాడ మంజులా రెడ్డి, జిల్లా నాయకులు కొంతం నాగార్జున రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య మండల నాయకులు తిరుమలరెడ్డి అన్నెపు సత్యనారాయణ, బద్దం మహేందర్ రెడ్డి,జినుకల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మోత్కూరు, జూన్ 23 (వార్త వేదిక సూర్య ):** దేశ సమగ్రతల దేశ ప్రయోజనాల కోసం నిరంతరం కృషిచేసిన భారతీయ జనసం వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శ్యామ్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భాజపా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు విధానాలు రెండు జెండాలు ఇద్దరు ప్రధానులు ఉండరాదు అని నినాదం దేశ సమాఖ్యతకు ప్రతిగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మాజీ రైల్వే బోర్డు సభ్యులు కొనతం నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, స్థానిక నాయకులు అన్నెపు నారాయణ, చేకూరి మల్లేశం, తిరుమల్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, నరకుడు బిందెల శ్రీను, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఆదానీ-అంబుజా సిమెంట్ పరిశ్రమ ఉపసంహరణ ప్రజా పోరాట విజయమే

**- సిపిఎం**

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జూన్ 24** రామన్నపేట ప్రాంతంలో నెలకొల్పాలని ప్రతిపాదించిన ఆదానీ-అంబుజా సిమెంట్ పరిశ్రమను ప్రజల నిరసనలు, అఖిలపక్షాలు పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరంతర పోరాటాల ఫలితంగా వెనక్కి తీసుకోవడం ప్రజా ఉద్యమ విజయంగా సిపిఎం నాయకులు అభివర్ణించారు.బుధవారం రామన్నపేటలోని సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ, ప్రజల ఐక్య పోరాటం ఎప్పుడూ వృథా కాదని, రామన్నపేట ప్రాంత ప్రజలు దీనిని మరోసారి నిరూపించారని అన్నారు.ప్రతిపాదిత పరిశ్రమ వల్ల పర్యావరణానికి, భూగర్భ జలాలకు, వ్యవసాయ రంగానికి ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, అఖిలపక్షాలు, ప్రజాసంఘాలు, రైతులు, యువకులు, మహిళలు కలిసి నిర్వహించిన ఉద్యమం




చివరకు విజయవంతమైందన్నారు. పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోరాటం అంతిమంగా గెలుపొందడం ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రజలందరికీ, సహకరించిన ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.

ఇదే స్ఫూర్తితో రామన్నపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ రంగ పరిరక్షణ, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై పార్టీలకతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, కందుల హనుమంతు, కల్లూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

**- తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా**



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 23 /వార్తా వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలో నెలకొన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. భువనగిరి పట్టణంలో వందన కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను పరిష్కరించి ఇడ్ల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.జర్నలిస్టులకు సొంత ఇండ్లు లేక అద్దె ఇండల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి జె ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,కదిర్, భువనగిరి మండల కార్యదర్శి అల్తాఫ్,గుండాల అధ్యక్షులు నరేష్, మోత్కూర్ అధ్యక్షులు నర్సింహా, అడ్డగూడూర్ అధ్యక్షులు సందీప్, తుర్కపల్లి కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**